WWW.EPAPER.MAHAADAILY.COM
Follow: @ANNTELUGU
ANN తెలుగు
# మహా పత్రిక
## కరీంనగర్
రాజన్న సిరిసిల్ల-జగిత్యాల-పెద్దపల్లి
01-11-2024 | శుక్రవారం, హైదరాబాద్



## ట్రాఫిక్ గాలికి.. వసూళ్లకు పరుగులు..

- నగరంలో ఎక్కడికక్కడే నిలుస్తున్న ట్రాఫిక్
- సమస్య పరిష్కారంపై ట్రాఫిక్ పోలీసుల దృష్టేది?

02



ఇంటి ముందు ముగ్గువేస్తున్న వారిపైకి

## దూసుకెళ్లిన కారు.. ఇద్దరికి తీవ్ర గాయాలు..

**మహా, మధ్యప్రదేశ్ :**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఇండోర్‌లో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఇంటి ముందు ముగ్గు వేస్తున్న ఓ బాలిక, మహిళపైకి దూసుకెళ్లింది. సోమవారం ఉదయం రద్దీగా ఉన్న ఓ వీధిలో ఇంటి ముందు 14 ఏళ్ల బాలిక, 21 ఏళ్ల మహిళ ముగ్గు వేస్తున్నారు. ఆ సమయంలో అతి వేగంగా వచ్చిన కారు.. అదుపుతప్పి వీరిపైకి దూసుకెళ్లింది. ఈ ఘటన అనంతరం డ్రైవర్ కారును అక్కడే వదిలేసి పరారయ్యాడు. ఈ ప్రమాదంలో బాలిక, మహిళకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది.



పత్తి రైతుకు ధరాఘాతం

“ జిన్నింగ్ మిల్లులు మాయాజాలం ప్రదర్శిస్తున్నాయి. పత్తి రైతులను అందినకాడికి దోచుకుంటున్నాయి. అగ్గువకే పత్తిని కొంటూ అడ్డగోలు దోపిడీ చేస్తున్నాయి. అండగా నిలువాల్సిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నామమాత్రపు కొనుగోళ్లకే పరిమితం కావడం మిల్లుల యజమానులకు కలిసి వస్తున్నది. అకాల వర్షా లు, అనుకూలించని వాతావరణ పరిస్థితులతో ఈసారి భారీగా దిగుబడి తగ్గి నష్టపోతున్న రైతు, చివరకు పంటను అమ్ముకోవడానికి సైతం అరిగోస పడాల్సిన దుస్థితి నెలకొన్నది. గత్యంతరం లేని పరిస్థితుల్లో తెగనమ్ముకోవాల్సి వస్తున్నది. ఇంత జరుగుతున్నా అధికాయంత్రాగం పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# జిన్నింగ్ మిల్లుల మాయాజాలం

- నామమాత్రపు కొనుగోళ్లకే సీసీఐ పరిమితం
- ఇదే అదనుగా మిల్లుల యజమానుల దోపిడీ
- వరంగల్‌లో క్వింటాల్‌కు 6800 చెల్లింపు
- ఉమ్మడి జిల్లాలో కేవలం 6200లే
- భారీగా నష్టపోతున్న రైతులు
- చర్యలు తీసుకోవాలని వేడుకోలు

**మహా, కరీంనగర్:**

సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తికి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు 7,521 చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించినా.. ఉమ్మడి జిల్లాలో మాత్రం ఆ ధర మచ్చుకైనా కనిపించడం లేదు. తేమ శాతం తగినంత లేదని, నాణ్యత లోపించందని, రంగు మారిందని, గింజ పొడువు సరిగా లేదని రకరకాల కొర్రీలు పెడుతూ.. పత్తిని కొనేందుకు సీసీఐ నిరాకరిస్తున్నది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 12 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అధికారులు ప్రకటించారు. అందులో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని జిన్నింగ్ మిల్లులు, ఇతర ప్రాంతాలు కలిపి మూడు చోట్ల కేంద్రాలు ఉన్నాయని చెబుతున్నారు.

మిగతా 2లో




ప్రైవేట్ ట్రావెల్ బస్సు

## ఢీకొని వ్యక్తి మృతి..

జీడిమెట్లలో ఘటన

**మహా, హైదరాబాద్ :** ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన జీడిమెట్ల పరిధి షాపూర్‌నగర్ చౌరస్తాలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రహదారి దాటుతున్న వ్యక్తిని వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పాదచారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.



# పండుగపూట విషాదం..

### హై టెన్షన్ వైర్ తగిలి బాలుడికి తీవ్ర గాయాలు

**మహా, హైదరాబాద్ :**

వెలుగులు నింపాల్సిన దీపావళి పండుగ వారి కుటుంబంలో చీకట్లను మిగిల్చింది. దీపాల పండుగను ఎంతో ఘనంగా జరుపుకోవాలని ఆశపడ్డ వారికి తీవ్ర నిరాశే మిగిలింది. వివరాల్లోకి వెళ్తే.. దీపావళి పండగ సందర్భంగా లైటింగ్ ఏర్పాటు చేస్తుండగా, ఇంటి పైనుంచి వెళ్తున్న హై టెన్షన్ వైర్ తగిలి బాలుడి శరీరం పూర్తిగా కాలిపోయింది. ఈ విషాదకర సంఘటన అంబర్‌పేటలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దీపావళి పండగ సందర్భంగా లైటింగ్ ఏర్పాటు చేస్తుండగా, ఇంటి పైనుంచి వెళ్తున్న హై టెన్షన్ వైర్ తగిలి అభి(14) అనే బాలుడి శరీరం పూర్తిగా కాలిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాలుడిని చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, అభి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కుల గణన కోసం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం: మంత్రి పొన్నం



**మహా, హైదరాబాద్ :**

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. దేశంలో మొదటిసారి సమగ్ర కుల గణన ప్రక్రియ ఈనెల 6 వ తేదిన ప్రారంభమవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సమగ్ర సర్వే సక్రమంగా జరిగి భవిష్యత్‌లో అందరికి సమ న్యాయం జరిగేలా అందరు సహకరించాలన్నారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా గ్రామీణ ప్రాంతాలలో అధికారులకు సహకరించాలని సూచించారు. 150 ఇళ్లకు అధికారుల బృందం సమగ్ర సమాచార సేకరణ చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలన్నారు.